క్లుప్తంగా

విశేష అలంకరణలో అమ్మవారు



ప్రత్యేక అలంకరణలో గంగమ్మతల్లి

చింతకొమ్మదిన్నె : స్థానిక గంగమ్మతల్లి ఆలయంలో మూడో వారమైన ఆదివారం భక్తులు అమ్మవారిని అధిక సంఖ్యలో దర్శించుకున్నారు. అలాగే అమ్మవారికి తెల్లవారు జామునే అభిషేకాలు నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ చైర్మన్ పి.బి.విశ్వనాథరెడ్డి ఆధ్వర్యంలో మహిళాభక్తులకు గాజులను పంపిణీ చేశారు. సీఐ శంకర్‌నాయక్ బందోబస్తును ఏర్పాటు చేశారు. ఆలయ ఆవరణలో అధిక ధరలతో టెంకాయలు విక్రయిస్తుండటంతో వారిని ఆలయ అధికారులు హెచ్చరించినా ఫలితం లేదని భక్తులు అంటున్నారు. ఇప్పటికైనా అధికారులు వీరిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతన్నారు.

చలివేంద్రం ఏర్పాటు



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న కమిషనర్ రామక్రిష్ణయ్య

ఎర్రగుంట్ల : మున్సిపల్ పరిధిలోని రైల్వేస్టేషన్ క్రాస్‌రోడ్డు వద్ద మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ చలివేంద్రాన్ని మున్సిపల్ కమిషనర్ రామకృష్ణయ్య ప్రారంభించారు. వేసవి కాలంలో ఈ చలివేంద్రం ప్రజలకు ఎంతగానో ఉపయోగం పడుతుందన్నారు.

మూడవ స్థానంలో ఎర్రగుంట్ల

ఎర్రగుంట్ల : మున్సిపల్ పరిధిలోని పన్నుల వసూళ్లల్లో ఎర్రగుంట్ల మున్సిపాలిటీ తృతీయ స్థానంలో నిలిచిందని మున్సిపల్ కమిషనర్ రామకృష్ణయ్య తెలిపారు. ఆదివారం ఆయన మున్సిపల్ కార్యాలయంలో అధికారులతో పన్నుల వసూళ్లపై సమీక్ష సమావేశం నిర్వహించి మాట్లాడారు. మున్సిపల్ పరిధిలో 10,840 ఇళ్లకు గాను ఇంటి పన్ను, నీటి పన్నుల బకాయిలు రూ.2.35 కోట్లు ఉందన్నారు. ఆర్‌ఓ గంగిరెడ్డి ప్రత్యేక శ్రద్ధ తీసుకుని రూ.1.80 కోట్లు పన్నుల బకాయిలను వసూళ్లు చేశారన్నారు. జిల్లాలో పన్నుల వసూళ్లలో పులివెందల 84 శాతంతో మొదటి స్థానంలో, కడప 83 శాతంతో ద్వితీయ స్థానంలో, ఎర్రగుంట్ల 77 శాతంతో తృతీయ స్థానంలో ఉందన్నారు. మున్సిపల్, సచివాలయ ఉద్యోగులు సమష్టి కృషితో వినియోగదారుల సహకారంతో మనం పన్నుల వసూళ్లలో మూడవ స్థానంలో నిలిచామన్నారు.

వైఎస్సార్‌సీపీలో చేరిన దూదేకుల సంఘం సభ్యులు



పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

జమ్మలమడుగు : వైఎస్సార్‌సీపీ యువజన నాయకుడు దూదేకుల ఆకుల బాబయ్య వనిపెంట, కంబగిరిలలోని సంఘం సభ్యులను స్థానిక ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి సమక్షంలో ఆదివారం వైఎస్సార్‌సీపీలో చేర్పించారు. పీరయ్య, కన్నెలూరు బాలుడు, సురేష్, రమణ, చిన్నయ్య, సుభహాన్, దస్తగిరి, హుస్సేన్, నడిపి వెంకటేష్‌లతోపాటు పలువురికి ఎమ్మెల్యే కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. వచ్చే ఎన్నికల్లో నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీని భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు.

ఎన్నికల విధుల నుంచి మినహాయింపు ఇవ్వాలి

కడప ఎడ్యుకేషన్ : జిల్లాలో మే 13న జరగబోయే సార్వత్రి ఎన్నికల విధుల నుంచి దీర్ఘకాలిక వ్యాధులైన గుండె, క్యాన్సర్, కిడ్నీ, న్యూరో సంబంధిత వ్యాధులతో బాధపడే ఉపాధ్యాయులకు, చంటి బిడ్డల తల్లులకు, దివ్యాంగ ఉపాధ్యాయులకు ఎన్నికల విధుల నుంచి మినహాయింపు ఇవ్వాలని ఏపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్యాసుందర్‌రెడ్డి కోరారు. కలెక్టరేట్ ముఖ్య ప్రణాళిక అధికారి వెంకటస్వామిని కలిసి ఈ విషయమై వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి తీవ్రత దృష్ట్యా 60 సంవత్సరాలు దాటిని ఉపాధ్యాయులను ఎన్నికల విధులకు మినహాయింపు ఇవ్వాలన్నారు. పోలింగ్ కేంద్రాలలో మెరుగైన వసతులను కల్పించాలన్నారు. ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఖాదర్‌భాష, శ్రీనివాసులరెడ్డి, రాష్ట్ర కౌన్సిలర్ గురయ్య, జిల్లా కార్యదర్శులు నరసింహారెడ్డి, రామచంద్రారెడ్డి, రామసుధాకర్‌రెడ్డి, జిల్లా కౌన్సిలర్లు నరసింహులు, మస్తాన్‌బాబు, శ్రీనివాసులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే జగనన్న లక్ష్యం

చింతకొమ్మదిన్నె : ప్రజా సంక్షేమమే జగనన్న ధ్యేయమని కమలాపురం ఎమ్మెల్యే పి. రవీంద్రనాథ్‌రెడ్డి తెలిపారు. ఆదివారం మండలంలో ఇపెంట పంచాయతీ పరిధిలోని బోడెద్దులపల్లి, జమాల్‌పల్లి గ్రామాల్లో ఆదివారం ఆయన ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించి మాట్లాడారు. కులాలకు, మతాలకు, పార్టీలకు అతీతంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలు అందిస్తున్నారని, ఇలాంటి పథకాలు తిరిగి అందాలంటే మళ్ళీ ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి తిరిగి ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. నారా చంద్రబాబు నాయుడు 14 సంవత్సరాల పాటు ముఖ్యమంత్రిగా ఉండి, ఏ ఒక్క వర్గానికి కూడా మేలు చేసిన దాఖలాలు లేవన్నారు. రాబోవు ఎన్నికల్లో ప్రతి ఒక్కరు కూడా ఫ్యాను గుర్తుపై ఓటు వేసి వేయించాలని ఆయన ప్రజలను అభ్యర్థించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ గూడ ప్రభాకర్‌రెడ్డి, కో కన్వీనర్ యాదవ్, మాజీ మండల కన్వీనర్ గుత్తిరెడ్డి శ్రీనివాసులురెడ్డి, మండల ఉపాధ్యక్షుడు గజ్జల సుధాకర్‌రెడ్డి, సర్పంచ్ మల్లికార్జున యాదవ్, సుబ్బరాయుడు, కొత్తపల్లి రాజశేఖర్‌రెడ్డి, ఎంపీటీసీలు నారే నాగరాజు, ప్రసాద్‌రెడ్డి, సేవాదళ్ అధ్యక్షుడు సిద్దు, మైనార్టీ నాయకులు రహమతుల్లా, కువైట్ బాషా తదితరులు పాల్గొన్నారు.

ముమ్మరంగా ఇంటింటి ప్రచారం

కమలాపురం : పట్టణంలోని 6వ కౌన్సిల్ వార్డులోని



ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డిని సన్మానిస్తున్న ఇస్మాయిల్

అక్సా నగర్, ఎంపీడీఓ కాలనీ తదితర ప్రాంతాల్లో కమలాపురం ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డి, ఆయన కుమార్తె డాక్టర్ రమ్యతారెడ్డిలు ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. మైనార్టీ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ ఇస్మాయిల్ ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డిని ముస్లిం సాంప్రదాయ పద్ధతిలో సత్కరించారు. అనంతరం ఇంటింటికి వెళ్లి జగనన్న అందిస్తున్న సంక్షేమ పథకాలతో పాటు తాను చేసిన అభివృద్ధి పనులను ప్రజలకు ఎమ్మెల్యే వివరించారు. ఈ సంక్షేమ పథకాలు కొనసాగాలన్నా, మరింత అభివృద్ధి జరగాలన్నా ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులుగా పోటీ చేస్తున్న వైఎస్ అవినాష్‌రెడ్డి, పి.రవీంద్రనాథ్‌రెడ్డిలను ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఆయన ప్రజలను అభ్యర్థించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు సంబటూరు ప్రసాద్‌రెడ్డి, ఉత్తమారెడ్డి, రాజుపాళెం సుబ్బారెడ్డి, సుమిత్రా రాజశేఖర్‌రెడ్డి, గౌస్‌మోహీన్, ఎన్‌సీ పుల్లారెడ్డి, గంగాధర్‌రెడ్డి, నిఖిల్‌రెడ్డి, లక్ష్మీనారాయణరెడ్డి, ఇస్మాయిల్, సాదిక్, శ్రీనివాసరెడ్డి, ఆర్‌వీఎస్‌ఆర్, ఇర్ఫాన్, గఫార్, రామసుబ్బారెడ్డి, అంబటి సురేష్, షావలి, జిలాన్ తదితరులు పాల్గొన్నారు.

ఇఫ్తార్ విందుకు హాజరు:

పట్టణంలోని ఫకీర్ వీధిలో ఉన్న మర్కజ్ మసీదులో మున్సిపల్ వైస్ చైర్మన్ మహ్మద్ సాదిక్ ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు ఎమ్మెల్యే రవీంద్రనాథరెడ్డి హాజరయ్యారు. ఉపవాస దీక్షలు చేపట్టిన ముస్లింలకు ఎమ్మెల్యే ఖర్జూర పండ్లు తినిపించి దీక్ష విరమింపజేశారు. అనంతరం విభరాపురానికి చెందిన వైఎస్సార్ సీపీ నాయకుడు నారపురెడ్డి తల్లి మద్దూరి గంగమ్మ శనివారం రాత్రి మృతి చెందిన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వారి నివాసానికి చేరుకుని కుటుంబ సభ్యులను పరామర్శించారు.

మంచి జరిగి ఉంటేనే మరో అవకాశం కల్పించండి

జమ్మలమడుగు : వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల వల్ల ప్రజలు లబ్ధిపొంది ఉంటే వైఎస్సార్‌సీపీకి మరో అవకాశం కల్పించి ఎమ్మెల్యేగా తనను భారీ మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే డాక్టర్ మూలె సుధీర్‌రెడ్డి ప్రజలను కోరారు. ఆదివారం పట్టణంలోని 9 వార్డులో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించి మాట్లాడారు. గతంలో ఉన్న నాయకులు ఫ్యాక్షన్‌ను ప్రోత్సహించేవారన్నారు. తాను ఎమ్మెల్యేగా ఎంపికైన నాటి నుంచి ఇప్పటివరకు చిన్న సంఘటనలు కూడా



కమలాపురంలో ఇంటింటి ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి



జమ్మలమడుగులో ఎన్నికల ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే ఎం.సుధీర్‌రెడ్డి, చైర్‌పర్సన్ శివమ్మ

నియోజకవర్గంలో జరుగలేదన్నారు. టీడీపీ పాలనలో ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబునాయుడు చేసిన మోసాలు, ఇచ్చిన హామీలను నెరవేర్చలేదన్నారు. ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బాధ్యతలు చేపట్టిన తర్వాత ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చారన్నారు. గతంలో ఏ ముఖ్యమంత్రి ప్రజలను మా ప్రభుత్వంలో మెలు జరిగి ఉంటేనే ఓటు వేయండని అడగలేదన్నారు. చేనేత కార్మికులకు ఏడాదికి రూ.24 వేలు వైఎస్సార్ నేతన్ననేస్తంతో పాటు, 50 సంవత్సరాలు నిండిన చేనేత కార్మికులకు పెన్షన్ ఇస్తున్నాడన్నారు. ప్రజలు వైఎస్సార్‌సీపీని గెలిపిస్తే ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి చేసుకునే అవకాశం కల్పించాలని ఆయన ప్రజలను కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ వేల్పుల శివమ్మ, హస్తకళల అభివృద్ధి చైర్మన్ బడిగించల విజయలక్ష్మీ, స్థానిక నాయకులు కత్తి శ్రీనివాసులరెడ్డి, వేణు, డాక్టర్ ఆగస్టీన్‌రాజు, చాంద్‌బాషా, కో ఆప్షన్ సభ్యుడు లక్ష్మమయ్య, ఫయాజ్, హృషికేశవరెడ్డి, బడిగించల చంద్రమౌళి, యాసోబు తదితరులు పాల్గొన్నారు.

మరింత మెరుగైన సేవలు అందిస్తాం.. ఆదరించండి

కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి

లింగాల : రాష్ట్రంలో మరింత మెరుగైన సేవలు అందించేందుకు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి మరోక అవకాశం ఇవ్వాలని కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి ప్రజలను అభ్యర్థించారు. మండలంలోని అంబకపల్లెలో ఆయన ఆదివారం సార్వత్రిక ఎన్నికల ప్రచారాన్ని ఇంటింటికి తిరిగి నిర్వహించారు. ముందుగా లింగాల మండల వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి వైఎస్ అభిషేక్‌రెడ్డితో కలిసి గ్రామంలోని శ్రీ అవధూత ఆవులస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని వైఎస్సార్‌సీపీ నేతలు, గ్రామనాయకులు వారిని గజమాలతో సత్కరించారు. అనంతరం ఎంపీ నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారాన్ని ప్రారంభించి మట్లాడారు. ప్రజలకు సేవ చేసేందుకే రాజకీయాల్లోకి వచ్చామని, ప్రజలకు మరింత సేవ చేసేందుకు తిరిగి ఆశీర్వదించాలని ఆయన ప్రజలను కోరారు. గత ఐదు సంవత్సరాల్లో ప్రజలకు అందించిన సేవలను వివరిస్తూ మరింత మెరుగైన సేవలను ప్రజలకు అందించేందుకు తిరిగి సీఎం వైఎస్



పార్టీ కరపత్రాన్ని ప్రజలకు అందించి ఓట్లు అభ్యర్థిస్తున్న ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి

జగన్‌మోహన్‌రెడ్డిని, ఎంపీగా తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ పీవీ సుబ్బారెడ్డి, ఎంపీపీ అలవలపాటి రమాదేవి, వైఎస్సార్‌సీపీ కడప పార్లమెంటరీ కన్వీనర్లు సారెడ్డి చంద్రశేఖరరెడ్డి, జగన్‌మోహన్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, కడప పార్లమెంటరీ యూత్ కన్వీనర్ శివకుమార్‌రెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షుడు ఏవీ శ్రీనివాసరెడ్డి, రామాంజులరెడ్డి, మాజీ ఎంపీపీ నర్రెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కర్లా రమేష్‌కుమార్‌రెడ్డి, అంబకపల్లె వైఎస్సార్‌సీపీ నాయకులు బాబురెడ్డి, వెంగల్‌రెడ్డి, శ్రీనివాసరెడ్డి, చెన్నకేశవరెడ్డి, గంగిరెడ్డి, తేజేశ్వర్‌రెడ్డి, మండల వైఎస్సార్‌సీపీ నాయకులు మల్లికార్జునరెడ్డి, మండలంలోని అన్ని గ్రామాల ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

వైఎస్ జగన్‌ను మళ్లీ సీఎంను చేసుకుందాం

పులివెందుల టౌన్ : రాష్ట్రం మరింత అభివృద్ధి చెందాలంటే మళ్లీ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రి చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి తెలిపారు. ఆదివారం ఆయన రాజారెడ్డి కాలనీలో ఎన్నికల ప్రచారం నిర్వహించి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన పథకాలను ప్రజలకు వివరించి కరపత్రాలను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అసెంబ్లీకి పోటీ చేస్తున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి, పార్లమెంటుకు పోటీచేస్తున్న వైఎస్ అవినాష్‌రెడ్డికి మీ అమూల్యమైన రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుకు వేసి, వేయించి భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన పథకాలే ఆయనను మళ్లీ సీఎంగా నిలుపుతాయన్నారు. అందుకోసం రాష్ట్ర ప్రజలు ఫ్యాన్ గుర్తుకే ఓటు వేసి వైఎస్ జగన్‌ను ముఖ్యమంత్రిని చేసుకునేందుకు ఎదురుచూస్తున్నారన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, సివిల్‌సప్లై రాష్ట్ర డైరెక్టర్ హాల్ గంగాధరరెడ్డి, మార్కెట్‌యార్డు కమిటీ చైర్మన్ చిన్నప్ప, జేసీఎస్ ఇన్‌చార్జిలు పార్నపల్లి కిశోర్, చంద్రమౌళి, వైఎస్సార్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ వీరారెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు మధు, మహేశ్, కోడి రమణ, ఖాదర్‌వలి తదితరులు పాల్గొన్నారు.



ఎన్నికల ప్రచారంలో ఓట్లు అభ్యర్థిస్తున్న వైఎస్ మనోహర్‌రెడ్డి, తదితరులు

వైభవంగా ముద్దల పండుగ

పెండ్లిమర్రి : మండలంలోని నాగాయపల్లె, కారపురెడ్డిపల్లె, కొండూరు, కొత్తసంగటిపల్లె, మర్రిమాకులపల్లె, రేపల్లె, పగడాలపల్లె, చెన్నంరాజుపల్లె, గంగులయ్యగారిపల్లె, మాచునూరు తదితర గ్రామాల్లో ప్రజలు ముద్దల పండుగను ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. ముందుగా గ్రామదేవతలు గంగమ్మ, అంకాలమ్మ, పోలేరమ్మలకు భక్తులు పూజలు చేసి ఇళ్ళల్లో చల్లముద్దలు ఏర్పాటు చేసుకుని జంతువులను బలి ఇచ్చి విందు భోజనాలు అరగించి బంధు మిత్రులతో సంతోషంగా గడుపుకున్నారు. పాతసంగటిపల్లె గ్రామంలో గ్రామ దేవత జాతర ఎద్దులచే సిరిబండి కట్టి వైభవంగా నిర్వహించారు. మాచునూరులో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ చంద్రారెడ్డి ఏర్పాటు చేసిన



ముద్దలపండుగకు హాజరైన కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, ఆర్టీసీ చైర్మన్ మల్లికార్జునరెడ్డి

విందుకు కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డి, రాష్ట్ర ఆర్టీసీ చైర్మన్ మల్లికార్జునరెడ్డిలు హాజరైయ్యారు. చెన్నంరాజుపల్లెలో వైఎస్సార్‌సీపీ నాయకుడు నాగేశ్వర్‌రెడ్డి ఏర్పాటు చేసిన విందుకు ఎమ్మెల్యే హాజరైయ్యారు.

మోసపూరిత వాగ్దానాలకు మోసపోవద్దు

జమ్మలమడుగు రూరల్ (మైలవరం) : చంద్రబాబు నాయుడు ప్రజలను మోసపూరిత వాగ్దానాలతో మోసం చేసెందుకు వస్తున్నాడని ప్రజలు నమ్మవద్దని ఎమ్మెల్యే డాక్టర్ మూలే సుధీర్‌రెడ్డి తెలిపారు. ఆదివారం మైలవరం మండలంలోని తొర్రివేముల గ్రామంలో వైఎస్సార్‌సీపీ కార్యకర్తలతో కలసి గ్రామంలో విస్తృతంగా ప్రచారం నిర్వహించి మాట్లాడారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఓడించడానికి అన్ని పార్టీలతో పొత్తుపెట్టుకుని చంద్రబాబునాయుడు మోసం చేయడానికి వస్తున్నాడన్నారు. గతంలో ప్రజలకు ఇచ్చిన హామీలు ఏ మాత్రం అమలు చేయలేదన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ రామసుబ్బారెడ్డి, సర్పంచ్ రామాంజనేయులు, డాక్టర్ అగస్టీన్, వైఎస్సార్‌సీపీ నాయకులు తొర్రివేముల గుర్విరెడ్డి, వెంకటరామిరెడ్డి, రంగప్ప, సుబ్బయ్య, ఓబులేసు, రాధాకృష్ణ, యోహన్, ఏసయ్య, సుధీర్, మండల కన్వీనర్ డి.మహేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చౌడేశ్వరీదేవి జ్యోతి ఉత్సవాలు

వల్లూరు : మండలంలోని వెంకటాపురం వీవర్స్ కాలనీలో వెలసిన శ్రీ చౌడేశ్వరీదేవి జ్యోతి ఉత్సవాలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. తెల్లవారు జామున అమ్మవారికి ప్రత్యేక పూజలను నిర్వహించి, గ్రామోత్సవాన్ని ప్రారంభించారు. శ్రీ చౌడేశ్వరీదేవి పులి వాహనంపై కొలువుదీరి భక్తులకు దర్శనమిచ్చారు. గ్రామోత్సవంలో అమ్మవారికి ముందు మహిళలు నీటిని వారపోస్తూ మొక్కులు తీర్చుకున్నారు. గ్రామోత్సవం వెంట 13 జ్యోతులను భక్తులు తలలపై పెట్టుకుని అమ్మవారి పాటలకు అనుగుణంగా విన్యాసాలను చేశారు.

దుగ్గాయపల్లెలో ఉత్సవాలు ప్రారంభం

దుగ్గాయపల్లెలో చౌడేశ్వరీదేవిజ్యోతి ఉత్సవాలు ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. అమ్మవారికి అభిషేకాలు నిర్వహించారు. భక్తులు మొక్కులు తీర్చుకున్నారు. ఉదయం గ్రామంలో చల్ల కార్యక్రమం నిర్వహించారు. జ్యోతులను మొక్కుబడుల రూపంలో సమర్పించనున్న భక్తులు ఆలయంలో అమ్మవారికి పూజలు నిర్వహించి జ్యోతుల తయారీని ప్రారంభించారు. అలాగే పలు గ్రామాల్లో ప్రజలు జాతరను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.



గ్రామోత్సవంలో చౌడేశ్వరీదేవి అమ్మవారు

ఘనంగా ఈస్టర్ వేడుకలు

కమలాపురం : మండలంలోని క్రైస్తవులు ఆదివారం ఈస్టర్ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. పట్టణంలోని సీఎస్ఐ, టీసీసీ టౌన్ చర్చి, టీసీసీ రామ్‌నగర్, ఆర్‌సీఎం, తదితర చర్చిలతో పాటు చదిపిరాళ్ల, పెద్దచెప్పలి, చిన్నచెప్పలి, గంగవరం, ఎర్రగుడిపాడు తదితర గ్రామాలలో ఈస్టర్ పండుగను ఘనంగా చేసుకున్నారు.ఈ సందర్భంగా చర్చిలలో పాస్టర్లు సందేశం అందించారు. కాగా స్థానిక సీఎస్ఐ చర్చీ పాస్టర్ రెవ.భరత్ హెరాల్డ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు యేసు క్రీస్తు అడుగుజాడల్లో నడవాలని సూచించారు. కార్యక్రమంలో సంఘ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

వల్లూరులో..

వల్లూరు : మండలంలోని పలు గ్రామాలలో క్రైస్తవ సోదరులు ఈస్టర్ వేడుకలను ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. శనివారం రాత్రి పాస్కా దీపంతో గ్రామోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం రాత్రి 12 గంటలకు ఏసు పునరుత్థాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఏసు రాకను స్వాగతిస్తూ ఆనందోత్సాహాలతో ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించారు. చర్చి ఫాదర్లు, గురువులు ప్రత్యేక సందేశాలను అందించారు.



ఫాస్టర్ సందేశం వింటున్న భక్తులు

మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు

వేంపల్లె : పవిత్ర రంజాన్ మాసంలో ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు మత సామరస్యానికి ప్రతీక అని జేసీఎస్ కన్వీనర్ శ్రీనివాసులు తెలిపారు. ఆదివారం సానిక ఆర్ఎంఎస్ వీధిలో వైఎస్సార్సీపీ యువనేత మదార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఆయనతో పాటు మాజీ శాసనమండలి డిప్యూటీ చైర్మన్ ఎస్‌వీ సతీష్‌కుమార్‌రెడ్డి కుమారుడు సింగారెడ్డి తుషార్ నాగిరెడ్డి, ఏపీసీవీల్ సప్లై డైరెక్టర్ షబ్బీర్, ఏపీ హజ్‌కమిటీ డైరెక్టర్ మునీర్‌లు పాల్గొన్నారు.

మానవత భవనానికి విరాళం

వేంపల్లె : స్థానిక మానవత స్వచ్ఛంద సేవా సంస్థ నూతన భవన నిర్మాణానికి రిటైర్డ్ స్కూల్ అసిస్టెంట్ కవివరప్రసాద్ స్వచ్ఛందంగా రూ.30 వేలు విరాళంగా ఇచ్చారు. ఆదివారం స్థానిక శ్రీచైతన్య ఉన్నత పాఠశాలలో జరిగిన మాసాంతర సమావేశంలో ఆయన విరాళం చెక్కును అందజేశారు. మానవత చైర్మన్ చక్రపాణిరెడ్డి, సహాయ చైర్మన్ కావలి కృష్ణతేజ, అధ్యక్షులు చల్లా బాలాజీలు ప్రసాద్‌ను సత్కరించారు. కార్యక్రమంలో మానవత ఉపాధ్యక్షుడు ముత్యాలయ్య, డైరెక్టర్లు రంగారెడ్డి, రాజారం, కోశాధికారి శ్రావణ్, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందాయి

పులివెందుల రూరల్ : రాష్ట్రంలో అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందించిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందని మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి అన్నారు. ఆదివారం భాకరాపురంలోని వైఎస్సార్ ఆడిటోరియంలో ఆటోనగర్‌లోని ఆటోవర్కర్లు, ద్విచక్రవాహనాల యజమానులు, ఆటోవర్కర్స్ యూనియన్లతో నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాబోవు ఎన్నికల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని, కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకోవాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. రాష్ట్రం లోటు బడ్జెట్‌లో ఉన్నప్పటికీ జగన్‌మోహన్‌రెడ్డి చెప్పిన మాట ప్రకారం నవరత్నాల్లో భాగంగా అర్హులైన వారికి పథకాలు అందించారన్నారు. మళ్లీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అయితే రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. రాష్ట్ర ప్రజలు కూడా జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ సీఎంగా చేసేందుకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, మార్కెట్ యార్డు చైర్మన్ చిన్నప్ప, సివిల్‌సప్లై రాష్ట్ర డైరెక్టర్ హాల్ గంగాధరరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ హఫీజ్, జేసీఎస్ ఇన్‌చార్జిలు పార్నపల్లి కిశోర్, చంద్రమౌళి, అంకాలమ్మాలయ చైర్మన్ ప్రసాద్, వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న వైఎస్ మనోహర్‌రెడ్డి, తదితరులు

కడుపు మంటతోనే సేవలను ఆపించారు

పులివెందుల రూరల్ : చంద్రబాబు కడుపు మంటతోనే వలంటీర్ల సేవలను నిలిపి వేయించారని రాష్ట్ర నూరుబాషా కార్పొరేషన్ చైర్మన్ రసూల్ తెలిపారు. ఆదివారం ఆయన నూరుబాషా సంఘం కార్యాలయంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. చంద్రబాబు కడుపు మంటతో వృద్ధులకు, వికలాంగులకు, వితంతువులకు ప్రతి నెలా 1వ తేదీన ఇంటివద్దనే ఇచ్చే పింఛన్లను ఎన్నికల కమిషన్‌కు చెప్పి నిలిపివేయించాడన్నారు. వృద్ధులు, వికలాంగులు ఎండకాలంలో సచివాలయాల వద్దకు వెళ్లాలంటే ఇబ్బందులు పడతారన్నారు. వారికి ఎమైన జరిగితే దానికి చంద్రబాబు బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. వచ్చే ఎన్నికల్లో పింఛన్లు తీసుకుంటున్న ప్రతి ఒక్కరు ఓటు రూపంలో చంద్రబాబుకు బుద్ధి చెబుతారన్నారు. కార్యక్రమంలో జేసీఎస్ ఇన్‌చార్జి పార్నపల్లె కిషోర్, కాపునాడు అధ్యక్షుడు సోపాల వీరా, మైనార్టీ నాయకుడు నూరుల్లా, బీసీసెల్ జనరల్ సెక్రటరీ శ్రీరాములు, వైఎస్సార్‌సీపీ నాయకులు పక్ృద్దీన్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రసూల్, తదితరులు

దళితులంటే చంద్రబాబుకు చిన్న చూపు

ఎర్రగుంట్ల : నారా చంద్రబాబుకు దళితుల ఓట్లు కావాలంటాడు.. మరోపక్క దళితులపై చిన్న చూపు చూపిస్తుంటారని నవ్యాంధ్ర ఎంఆర్‌పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు టీ ఓబులేసు అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ మాదిగలకు అండగా ఉంటామని చెబుతున్న కృష్ణ మాదిగ చంద్రబాబుకు మద్దతు ఇస్తూ ఓట్లు వేయాలని అడగడం హాస్యాస్పదంగా ఉందన్నారు. చంద్రబాబు తొమ్మిదేళ్ల పాలనలో ఎస్సీ, ఎస్టీలకు ఏం చేయలేదన్నారు. అలాంటి చంద్రబాబుకు ఓటు వేయాలని మంద కృష్ణమాదిగ అడగడంపై ఆయన విమర్శించారు.

వృద్ధుల విషయంలో
చంద్రబాబు నైజం వెలుగులోకి

చక్రాయపేట : వృద్ధులైన అవ్వాతాతలకు ఇచ్చే పింఛన్ల విషయంలో చంద్రబాబు నైజం వెలుగు చూస్తోందని ఇలాంటి వ్యక్తి ఎలా ఓట్లు అడిగేందుకు వస్తున్నాడని మండల ఇన్‌చార్జి వైఎస్ కొండారెడ్డి తెలిపారు. ఆదివారం ఆయన మండలంలోని సురభి గ్రామం గాజులపేట, కోమటిపేటల్లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించి మాట్లాడారు. గత ప్రభుత్వం హయాంలో వృద్ధులు పింఛన్ల కోసం పంచాయతీ కార్యాలయాల వద్ద పడికాపులు కాస్తు సమయానికి తిండి నీళ్లు లేక సొమ్మసిల్లి పడిపోయేవారన్నారు. జగనన్న ముఖ్యమంత్రి అయ్యాక వలంటీర్ల ద్వారా అవ్వాతాతలు ఇబ్బందులు పడకుండా ఇంటి వద్దకే పింఛన్లు వచ్చేవన్నారు. ఇది నచ్చని చంద్రబాబు ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేయించి వలంటీర్లతో పింఛన్లు పంపిణీ చేయకుండా అడ్డుకున్నాడన్నారు. ఈనెల పింఛన్ తీసుకోవాలంటే సచివాలయాల వద్దకు అవ్వాతాతలు వెళ్లి తెచ్చుకోవాల్సిన పరిస్థితిని కల్పించాడన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ శివప్రసాదరెడ్డి, సర్పంచ్ శ్రీనివాసులు, సింగిల్‌విండో అధ్యక్షుడు సురేష్‌రెడ్డి, పార్టీ నేతలు మధుసూదనరెడ్డి, సూర్యప్రసాదరెడ్డి, సుబ్బయ్య, గంగయ్య, నాగరాజు, తులసి, సుధాకర్‌రెడ్డి, రాజబాబు తదితరులు పాల్గొన్నారు.



వృద్ధుడితో మాట్లాడుతున్న వైఎస్ కొండారెడ్డి

కోవరంగుట్టపల్లెలో పల్లెనిద్ర

సింహాద్రిపురం : మండల పరిధిలోని కోవరంగుట్టపల్లెలో ఆదివారం కడప జిల్లా ఎస్పీ ఉత్తర్వుల మేరకు పులివెందుల రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బాలమద్దిలేటి, సింహాద్రిపురం ఎస్ఐ అనిల్‌కుమార్‌లు పల్లెనిద్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామంలో గ్రామ సభ నిర్వహించి పీస్ కమిటీ ఏర్పాటు చేసి ఎన్నికల గురించి తగిన సూచనలు, సలహాలు ఇచ్చారు. అలాగే ఫిజికల్ సర్వే నిర్వహించారు. వీకర్ సెక్షన్ ఏరియా నందు తిరిగి వారి సమస్యల గురించి అడిగి తెలుసుకోవడం, పోలింగ్ బూతులు తనిఖీ చేయడం, చెడునడత గల వారికి కౌన్సిలింగ్ ఇవ్వడం లాంటి కార్యక్రమాలు నిర్వహించారు.

ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ తప్పనిసరి

పులివెందుల టౌన్ : ప్రభుత్వంలో పనిచేస్తున్న ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ తప్పనిసరి అని డీఎం రామకృష్ణ తెలిపారు.

ఆదివారం పదవి విరమణ పొందిన ఆర్టీసీ ఉద్యోగులను సిబ్బంది ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. పులివెందుల డిపో పరిధిలో ఎంసీగా విధులు నిర్వహించిన రాజు, కండక్టర్‌గా మొదలై అత్యున్నతస్థాయికి ఎదిగిన రామ్మోహన్‌రెడ్డిలు ఆదివారం పదవి విరమణ పొందారు. వారిని ఘనంగా సత్కరించారు.